వుదయం
గురువారం, నవంబర్ 27 , 2025

# రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందిద్దాం

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ వేణు సైదులు ఆర్ఎస్ఐ లు డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికలు తక్షణం వాయిదా వేయాలని డిమాండ్

### బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) సర్పంచ్ ఎన్నికలను తక్షణమే వాయిదా వేసి 46వ జీవోను వెంటనే రద్దు చేస్తూ బీసీలకు న్యాయం చేయాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు కోరుట్లలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానం నిలబెట్టుకోలేదని ఆయన ఆరోపించారు కులగణన ఆధారంగా జీవో నంబర్ 9ను ప్రభుత్వం జారీ చేసినప్పటికీ కోర్టు స్టే విధించిన నేపథ్యంలో కేసు ఇంకా పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం కొత్తగా జీవో 46ను జారీ చేసి రిజర్వేషన్లు మళ్లీ 22 శాతానికి తగ్గించిందని గోపికృష్ణ విమర్శించారు జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని బీసీ సమాజం మొత్తం ఏకమై ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షులు మంత్రులు పదేపదే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు కానీ చివరికి బీసీలతో విశ్వాసఘాతం జరిగిందని ఆయన మండిపడ్డారు తమిళనాడు మాదిరిగా రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు బీసీలు ఎస్సీ ఎస్టీలు ఏకమై అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరముందని గోపికృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్ సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

### గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి...
### ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లతో పాల్గొని పలు సూచనలు చేశారు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు వాల్ పోస్టర్ ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు ఈ సమావేశంలో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జిల్లా నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల విభాగం తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ నామినేషన్ పత్రాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు బుధవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్వోలకు ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి లోటు పాట్లు జరుగకుండా నిబద్ధతతో క్రమ శిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు అఫిడవిట్ లో పూర్తిగా నమోదు చేయాలని లేనిచో అఫిడవిట్ తిరస్కరించాలని సూచించారు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు గోడ పత్రాలు ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు జిరాక్స్ కాపీ లు వాడవద్దని వార్డు సభ్యుల పోటీ కోసం అదే వార్డు సభ్యులు ప్రొపోజర్ గా ఉండాలి సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవో ను సంప్రదించాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు మధుసుధన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ జిల్లా నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సారెస్పీ ఉద్యోగులు



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎస్సారెస్పీ కి చెందిన వసతి గృహాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి వల్ల ఇబ్బంది ఉందని అట్టి శిథిలావస్థలో ఉన్న ఇంటి నిర్మాణాలను తొలగించి నూతన నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు సంబంధిత భారీ నీటిపారుదల శాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఎస్సారెస్పీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్లురు రమేష్ యాదవ్ కల్లూరు మల్లేష్ యాదవ్ లు పోతారం గ్రామం నుండి అలాగే ముధం రవి సిరికొండ గ్రామం నుండి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కూడా గడవకముందే గత ప్రభుత్వం కంటే మెరుగైన పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుండటంతో అది చూసిన తాము కూడా ప్రజా ప్రభుత్వంలో చేరి తమ వంతు గా ప్రజలకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా తెలిపారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతనంగా కాంగ్రెస్ పార్టీ చేరిన నేతలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బిఆర్ఎస్ దొంగ హామీలు వచ్చి అధికారంలోకి వచ్చాయి

### కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇచ్చిన హామీలపై కరపత్రాల పంపిణీ



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం అన్నీ గ్రామాల్లో ప్రతి బూత్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు కాబట్టి వాటిని వివరిస్తూ కరపత్రాలను అన్నీ గ్రామాల్లో ప్రజలకు ఇచ్చి సంతకాలు స్వీకరించి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు బుద్ది చెప్పాలని ప్రజలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి నాయకులు కథలాపూర్ మహేష్ కాసోజీ ప్రతాప్ ముస్కారి కిషోర్ వంగరి సాంతారం భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాకు నూతనంగా కేటాయించిన జిల్లా అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి బుధవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలి

- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి...
- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అలసత్వం వహించకూడదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తెలిపారు బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస తక్కళ్ళపల్లి గ్రామాలు చిన్నపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ చాలా పగడ్బందీగా పక్కాగా జరగాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు రవాణా గోనె సంచుల విషయంలో ఎక్కడ పొరపాటు దొర్లినా వెంటనే సమన్వయంతో తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు ధాన్యం తూకమైన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని ఆ తర్వాత ధాన్యం తరలింపు విషయంలో రైతుకు ఎలాంటి సంబంధం ఉండదని మిల్లుకు తరలించే బాధ్యత పౌర సరఫరాల వ్యవసాయ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇన్చార్జీలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

### ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి 10 లక్షల విరాళం...
### 154 మంది అయ్యప్ప దీక్ష స్వీకరణ...





కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం సుబ్రహ్మణ్యస్వామి మూలవిరాట్ కు భక్తులు సామూహికంగా పాలాభిషేకం చేశారు అనంతరం కంటేశ్వర సేవా సమితి వారి నిర్వహణలో శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వినయ్ శర్మలు స్వామివారికి అభిషేకాలు కళ్యాణం నిర్వహించారు 41 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు షష్టి సందర్భంగా 154 మంది భక్తులు అయ్యప్ప దీక్ష స్వీకరించారు ఆలయ ఆవరణలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించదలచిన ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి అయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణ గురు స్వామి ఐదు లక్షలు సుబ్రమణ్య షష్టి శాశ్వత అన్నదాత గుండేటి నాగరాజు రాధా దంపతులు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు శివాలయ నిర్మాణానికి భక్తులు ధనవస్తురూపమైన సహకరించి శివాలయం నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి అన్నారు అనంతరం భక్తులకు స్వాములకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తోటరాజు, జుంబర్తి రమేష్ మరిపెల్లి రవి గౌడ్ సాయిరాం గోపాల్ శ్రీరాముల శ్రీనివాస్ కాసు క్రాంతి నిమిష కవి నాగరాజు అల్వాల శ్రీనివాస్ ఎన్నమనేని వెంకటేశ్వరరావు యాగండ్ల శ్రీనివాస్ గౌడ్ కుందారపు జితేందర్ వాన్ కార్ రాజు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వృద్దులకు జెరియాట్రిక్ వైద్య సేవలు



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (పాత బస్ స్టాండ్) లో నవంబర్ 28 వ తేదిన శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక జెరియాట్రిక్ వైద్య సేవలు కన్సల్టేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కోరారు బుధవారం సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈకార్యక్రమంలోని సేవలను తెలిపారు నిపుణులైన జెరియాట్రిక్ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు పూర్తి ఆరోగ్య పరిశీలన కౌన్సెలింగ్ ఉంటుందని సీనియర్ సిటిజన్లు డయాబెటిస్ రక్తపోటు గుండె మూత్రపిండాలు శ్వాసకోశ సమస్యలు పక్షవాతం మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని అలాగే ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని హరి అశోక్ కుమార్ వివరించారు

# రేణుక పుట్ట ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి నవంబర్ 26 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో జీవించాలని వేడుకున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను పట్టు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వెల్లుల్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వారి సేవలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో గల శ్రీతారాకేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య సృష్టిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్య స్వామి వల్లి దేవసేన కళ్యాణ మహోత్సవం అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండే ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి.

### టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్.





భూపాలపల్లి నవంబర్ 26 వుదయం ప్రతినిధి.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు మరియు రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం భూపాలపల్లి జిల్లా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పటేల్ రోడ్డు మీద బైఠాయించి తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు.

అనంతరం మాట్లాడుతూ రవి పటేల్ పేర్కొన్నదేమనగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే ఇప్పుడు పాత రిజర్వేషన్ విధానాలకే కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం కాంగ్రెస్ మోసపూరిత ధోరణికి నిదర్శనమని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజకీయ సత్తా చాటే సమయం ఇదేనని, ఈ వర్గాల్ని ఒక్కటిగా కలుపుకొని తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలంగా ముందుకు సాగుతుందని రవి పటేల్ తెలిపారు. "65 శాతం బీసీలు, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సమూహ బలం కలిసి వస్తే మాత్రమే నిజమైన రాజ్యాధికారం సాధ్యం. ఈ అగ్రవర్ణ పార్టీలు బహుజనులకు న్యాయం చేయవు. కేవలం బీసీల కోసం పుట్టిన పార్టీ మా టీఆర్పీ," అని అన్నారు.

ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్పీ పార్టీ పోటీలో ఉన్నదని, ఆసక్తి ఉన్న వారందరూ తమను సంప్రదించాలని, ఎటువంటి భారీ ఖర్చులేమీ లేకుండానే గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని రవి పటేల్ హామీ ఇచ్చారు.

జిల్లాలో బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బహుజనులు కలసి బుద్ధి చెప్పాల్సిన రోజులు వచ్చాయని, పెద్ద ఎత్తున యువత టీఆర్పీ తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు...

**75 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ల గుర్తింపు...**
**శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**
**మొదటి విడుతలో 7 మండలాలు 122 గ్రామ పంచాయతీలు...**
**రెండవ విడుతలో 7 మండలాలు 144 గ్రామ పంచాయతీలు...**
**మూడవ విడుతలో 6 మండలాలు 119 గ్రామ పంచాయతీలు..**
**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**






జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు బుధవారం కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని డిసెంబర్ 11న మొదటి విడత డిసెంబర్ 14న రెండవ విడత డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను పోస్టర్లను వెంటనే తీసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం మల్లాపూర్ కోరుట్ల మెట్ పల్లి వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి కథలాపూర్ భీమారం ఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు రెండవ విడితలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 మండలాల్లో జగిత్యాల రూరల్ రాయికల్ సారంగాపూర్ బీర్పూర్ చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల కొడిమ్యాల ఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి బుగ్గారం ఎండపల్లి వెల్గటూర్ గొల్లపల్లి పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఫేజ్-3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో ఏఆర్వోలను నియమించామని ఇందుకు సంబంధించి ఆర్వోలకు ఏఆర్వో లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 2,89,702 కాగా మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఒక ఏఈఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి) ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారన్నారు ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటి జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎంసిఎంసి అనుమతి ఉండాలన్నారు ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు అనంతరం జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ జిల్లా నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రేణుక పుట్ట ఎల్లమ్మ దేవి విగ్రహా ప్రతిష్ఠ...

### కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 26 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ దేవి విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు వెల్లుల్ల గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలధారం...

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలధారమని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ అన్నారు బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అనే నినాదాలు చేశారు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని చెట్టుపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాధమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందు పరిచారని తెలిపారు ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాంగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ బంగారు ప్రమోద్ వ్యాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...



కోరుట్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించి అందించిన రోజు సందర్భంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం రాజ్యాంగం పట్టికను ప్రతిజ్ఞ చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్లే ప్రస్తుతం దేశంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు ఆయన రాజ్యాంగం రచించకుంటే ప్రస్తుతం దేశం ఈ విధంగా ఉ ండేది కాదన్నారు దేశం కోసం ఆయన రక్త మాంసాలను కరిగించి రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు ప్రస్తుతం కొందరు మనువాదులు అంబేద్కర్ను రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం వ్యవహరించడం జరుగుతుందని వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు అంబేద్కర్ కు గాని దళితులకు గాని అన్యాయం జరుగుతే ఇక నుండి ఊరుకునేది లేదని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య బలిజ రాజారెడ్డి అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్ కోశాధికారి సామల వేణుగోపాల్ సహాయ కార్యదర్శి కండ్లే మైకేల్ తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ బద్ది సుజాత మురళీధర్ సామల గంగా నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ బన్న రాజేష్ మ్యాదరి రాజేష్ మగ్గిడి వెంకటి సామల దశరథం ఉయ్యాల శేఖర్ చిట్యాల లచ్చయ్య బలిజ రాజశేఖర్ నల్లాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి...

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు సక్రమంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు బుధవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులు కింది స్థాయి యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఎన్నికల విధులు సజావుగా సాగేలా నిర్వహించాలని కోరారు ఎన్నికలు ప్రశాంతగా జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జిల్లా నోడల్ అధికారులు రఘువరన్ కె రాము రామ్ కుమార్ బి సుదర్శన్ ఏం శ్రీనివాస్ కె రవికుమార్ పి నరేష్ వి భాస్కర్ బి సుజాత బి శ్రీనివాస్ గౌడ్ మనోజ్ కుమార్ బి నరేష్ సిహెచ్ మదన్మోహన్ రేవంత్ వి విమల ఏం శ్రీధర్ జిల్లా ఎన్నికల విభాగం తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ఏర్పాటు...

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24లె7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు జిల్లా నోడల్ అధికారులుగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి నరేష్ జిల్లా పౌరసంబంధాల అధికారి పి నరేష్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి భాస్కర్ లను నియమించారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి నరేష్ పి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 'దస్తకర్ హైదరాబాద్ బజార్' ప్రారంభం

**- ఈ ఎక్స్పో డిసెంబర్ 2వ తేదీ వరకు.. ప్రవేశం ఉచితం**



హైదరాబాద్, ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): హస్తకళలకు ఎంతో ప్రసిద్ధి చెందిన 'దస్తకర్ హైదరాబాద్ బజార్' ఎక్స్పోను అమీర్పేట రోడ్డులో ఉన్న కమ్మ సంఘం హాల్లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ బుధవారం ప్రారంభించారు. ఈ ఎక్స్పో డిసెంబర్ 2వ తేదీ వరకు జరగనుంది. ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ప్రతిరోజు ఉ దయం పదకొండు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఉంటుంది. దస్తకర్ తన 5వ హైదరాబాద్ హ్యాండ్స్ అండ్ కల్చర్ వేడుకకు సాదర స్వాగతం పలుకుతుంది. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ దస్తకర్ 1981లో ప్రారంభమైందన్నారు. అప్పట్లో భారతదేశంలో హస్తకళలకు ఆదరణ లేదన్నారు. ఇందిరాగాంధీ హయాంలో హస్తకళలకు ఆదరణ కల్పించాలన్న ఉద్దేశంతో ఈ దస్తకర్ ను ఏర్పాటు చేశారన్నారు. చేనేత కళాకారులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా దస్తకర్ ప్రతినిధి షెల్లీ జైన్ మాట్లాడుతూ ఈ ఎక్స్పోలో 75 పైగా స్టాల్స్ కలవన్నారు. నాలుగు దశాబ్దాలుగా హస్తకళాకారుల సేవలో ఉన్నామన్నారు. ఈ ఎక్స్పోలో పూర్తిగా చేతితో తయారు చేసిన వస్తువులు మాత్రమే ఉన్నాయన్నారు. చేనేత వస్త్రాలు, కుండలు, తోలు పాదరక్షలు, ఆభరణాలు, ఎంబ్రాయిడరీ ఉన్నాయని తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



వుదయం, నవంబర్ 26 (బెల్లంపల్లి ప్రతినిధి) రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థి.



ఆసిఫాబాద్, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనలో బెజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి కొండపల్లి . ఆశ్రిత్, గైడ్ టీచర్లు సంతోష్ మరియు కవితల మార్గదర్శనంలో రూపొందించిన 'వైల్డ్ లైఫ్ అబ్బర్వేషన్' రోబోట్' జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారిని సునీత తెలిపారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు మండల విద్యాధికారిని సునీత మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

## డీసీపీ భాస్కర్

లక్షెట్టిపేట,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హల్ లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ ఆధ్వర్యంలో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు, సున్నిత,అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంపు విషయాలను చర్చించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు, మహిళా, వృద్ధుల, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి, ఫ్లాగ్ మార్చ్‌లు, ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడం, ప్రజలను, ఓటర్లు ను ప్రలోబాలకు గురిచేసే మద్యం, డబ్బు పంపిణీ, బహుమతుల పంపిణి, చీరలు, వస్తువులు పంపిణి, బెదిరింపులు, దాడులు, గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టడంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అంతేకాకుండా ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగా ప్రవర్తించడం, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు, హెచ్చరికలు, సూచనలు చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం, అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా



మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

ప్రత్యేక అవకాశం కల్పించడం, ఓటర్లను భయపెట్టడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం, ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం, విధులకు హాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం, లోపభూయిష్టంగా పని చేయడం, విధుల్లో ఉన్న సమయంలో రాజకీయ చర్చలు, వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదని పోలీస్ సిబ్బందికి తెలిపారు.చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించాలన్నారు. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు, మైకింగ్, ఫ్లెక్సీలు, సభలు, అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏ వర్గానికీ ప్రాధాన్యం ఇవ్వకూడదని, చట్టం అందరికీ సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్, మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల రోడ్డు భద్రత చర్యలు.



ఆసిఫాబాద్, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కల్వర్ట్ వద్ద ప్రమాదాలకు దారితీసే ప్రాంతాలను గుర్తించి, అక్కడ పైపులను ఏర్పాటు చేసి వాటిపై రేడియమ్ స్టికర్లను అమర్చారు. రాత్రి వేళ వాహనదారులకు స్పష్టమైన దర్శనమిచ్చి ప్రమాదాలను తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు దోహదం చేస్తాయన్నారు అధికారులు. ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

లక్షెట్టిపేట నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): మండలంలోని జెండా వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధర బుధవారం తెలిపారు. ఈ నెల 15న లక్షెట్టిపేటలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన అదిలాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జోనల్ జట్టుకు వినీషా ఆర్య,శ్రీహిత లు ఎంపికయ్యారన్నారు.ఈనెల 26, 27, 28లలో పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలంలోని నంది మేడారంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని ఆవె వివరించారు.ఎంపికైన వినీషా ఆర్య, శ్రీహిత లను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో శిక్షకుడు బెల్లం శ్రీనివాస్,ఎస్జీఎఫ్ సెక్రటరీ యాకూబ్,ఉపాధ్యాయుల పాల్గొన్నారు.




# ఘనంగా వారసత్వ వారోత్సవాలు



మహబూబ్ నగర్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ప్రతి సంవత్సరం నవంబర్ 19 నుండి 25 వరకు నిర్వహించబడే వరల్డ్ హెరిటేజ్ వీక్స్ సెలబ్రేషన్స్ సందర్భంగా రాష్ట్ర వారసత్వ వారోత్సవాలను మహబూబ్ నగర్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. వారసత్వ శాఖ వారి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు మహబూబ్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారసత్వ శాఖ సంచాలకులు ప్రొఫెసర్ కె. అర్జున్ రావు ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ నల్గొండ ఉమ్మడి జిల్లాల వారసత్వ శాఖ అధికారియైన సహాయ సంచాలకులు పిల్లలమర్రి మ్యూజియం వి నాగలక్ష్మి సమక్షంలో పాఠశాల విద్యార్థులకు మహబూబ్ నగర్ పరిధిలో ఉన్న ముఖ్యమైన వారసత్వ ప్రదేశాలు కోటలు, మ్యూజియంలో హెరిటేజ్ వాకులు చిత్రలేఖనం వ్యాసరచన వంటి పోటీలు, అవగాహన ర్యాలీలు , ఫీల్డ్ విసిట్లు, క్లీన్ నెస్, నిపుణుల ఉపన్యాసాలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొన్నారు ఆదేశించారు.ఈ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం లో భాగంగా పిల్లలమర్రి మ్యూజియంలో పై పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వారసత్వ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం మన సాంస్కృతిక చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని విద్యార్థులు ప్రజల్లో దీనిపట్ల అవగాహన పెంచడమే ప్రపంచ వారసత్వ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని వి. నాగలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# భూ నిర్వాసితులతో మంత్రుల ముఖాముఖి





మక్తల్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖాముఖి అయ్యారు.మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్ ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు. తప్పకుండా పాటించాలి.. పర్యవేక్షణ నోడల్ అధికారి టైటాస్ పాల్

మహబూబ్ నగర్ 26 నవంబర్ (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముందు ఎన్నికల ప్రచార ఖర్చు నిర్వహించుటకు 'ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏదేని బ్యాంకు లో జిల్లా లో ఎక్కడైనా తెరవాలని పంచాయతీ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తెలిపారు. పోటీ చేయు అభ్యర్థి లేక అతను/ఆమె ఎన్నికల ఏజెంట్ జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు.ప్రచారం కొరకు చేయు ప్రతి ఖర్చు కూడా బ్యాంకు అకౌంట్ నుండి విత్ డ్రా చేసి నిర్వ హించాలని ఆయన పేర్కొన్నారు. 5 వేల రూ.లకు మించి ఎన్నికలు ప్రచార ఖర్చు నగదు లావాదేవీలు జరప రాదని తెలిపారు. పోటీ చేయు అభ్యర్థి లేదా అతని ఏజెంట్ దగ్గర 10 వేల రూ.ల నగదు కలిగి ఉండరాదని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేలకు మించి జనాభా వున్న గ్రామ పంచాయతీలకు సర్పంచ్. గా పోటీ చేయు అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూ.ల వరకు, వార్డు మెంబర్ .పోటీ చేయు అభ్యర్థి 50 వేల రూ.ల వరకు గరిష్ఠ పరిమితి



వరకు ఎన్నికల ప్రచారానికి ఖర్చు చేయవచ్చని తెలిపారు. 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయితీకి సర్పంచ్ గా పోటీ చేయు అభ్యర్థి ప్రచార నిమిత్తము లక్షా 50 వేల రూ.ల వరకు, వార్డు మెంబర్ గా పోటీ చేయు అభ్యర్థి 30 వేల రూ.ల గరిష్ఠ పరిమితి వరకు ఖర్చు చేయ వచ్చని ఆయన తెలిపారు. పోటీ చేయు అభ్యర్థులు నిర్ధారించిన నమూనా ఫారాలు ద్వారాఅనుమతించిన ఖర్చును మాత్రమే నమోదు చేయాలన్నారు.పోటీ చేయుఅభ్యర్థులందరు ఎన్నికల కొరకు ప్రారంభించిన బ్యాంకుఖాతా నుండి , చీజుఖీ, జతీశీం జష్ట్రవనబవ%, ద్వారా చెల్లింపులు జరపాలన్నారు. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018,సెక్షన్ 237 ప్రకారం ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపు సంబంధిత ఎం .పి.డి.ఓ గారికి నిర్ణయించిన ఫార్మాట్ లో సమర్పించాలని, లేనిచో ఎన్నికైన తరువాత అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు

# భగవద్గీత కంఠస్థలంలో ఘనపాటి మరాఠీ రాష్ట్రస్థాయికి ఎంపికైన మరాఠీ మోక్షిత

నారాయణపేట టౌన్ నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)చిన్ననాటి నుంచి భగవద్గీత పఠనం చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిధుమందిర్ పాఠశాల చిన్నారి విద్యార్థి భగవద్గీత కంఠస్థం లో ఘనాపాటి గా నిలిచింది.నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో అశోక్ నగర్ శిశుమందిర్ పాఠశాలకు చెందిన మోక్షిత మరాఠీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మరాఠీ వెంకట రాములు స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి సంప్రదాయ పద్ధతులను నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులపై ఉందన్నారు. తమ బిడ్డకు చిన్నప్పటి నుంచే హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తు న్నామన్నారు. ఇలాంటివి నేర్పించడం వల్ల విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరు లుగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు.నిర్వాహకులు మాట్లాడుతు ప్రతి తల్లిదండ్రులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిల్లలను తీర్చిదిద్దాలని కోరారు.



# నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు ఎస్సై కురుమూర్తి

వెల్దండ నవంబర్ 26 (వు దయం ప్రతినిధి) స్థానిక పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని అభ్యర్థులు మద్యం డబ్బు సరఫరా చేయకుండా వెల్దండ మండలం కోట) చౌరస్తా వద్ద బుధవారం ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు

